ప్రజాశక్తి
మంగళవారం 18 జులై 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

రైలు కిందపడి

## చేనేత వృద్ధ దంపతుల ఆత్మహత్య

- ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలే కారణం
- దేశాయిపేట ఐటిఐ కాలనీ సమీపంలో ఘటన





పెద్దచెన్నయ్య, సుబ్బలక్ష్మి (ఫైల్)

**ప్రజాశక్తి-చీరాల**

ఆ దంపతులు ఇద్దరు చేనేత కార్మికులు.. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. ఆర్థిక ఇబ్బందులు ఓ వైపు.. భార్య అనారోగ్యం మరోవైపు ఆ వృద్ధ దంపతులను మానసికంగా కుంగదీసింది.. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన వద్ధ దంపతులు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చీరాల మండలం, జాండ్రపేట రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది.

చీరాల, దేశాయిపేట ఐటిఐ కాలనీలో నివాసం ఉంటున్న కడప పెద్ద చెన్నయ్య(75), కడప సుబ్బలక్ష్మి (65) దంపతులు చేనేత కార్మికులు. వీరికి ఇద్దరు కుమారులు. వివాహాలు చేసుకొని విడిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఐదు సంవత్సరాల క్రితం సుబ్బలక్ష్మి అనారోగ్యానికి గురైంది. ఎన్నో వైద్యశాలల చుట్టూ తిరిగినా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. చెన్నయ్య ఒక్కడే చేనేత పని చేసుకుంటూ భార్యను పోషించుకుంటున్నాడు. భార్య అనారోగ్యం, చేనేత పని కూడా అంతంత మాత్రంగా ఉండటంతో కుటుంబాన్ని పోషించడమే భారంగా మారింది. దీంతో పలుచోట్ల అప్పులు చేసి భార్యకు వైద్యం ▶ 2లో

# ఒంగోలు డెయిరీని తెరిపిస్తాం..

- టిడిపి అధికారంలోకి రాగానే సహకార డెయిరీలను ఓపెన్ చేయిస్తాం..
- పాడి రైతులకు అన్ని రకాల రుణాలు, సబ్సిడీలు కొనసాగిస్తాం
- ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తాం
- పాత గ్రానైట్ పాలసీని అమలుచేస్తాం..
- పాదయాత్రలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్



ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్



నారా లోకేష్‌తో మహిళల కరచాలనం

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, పొన్నలూరు**


టిడిపి అధికారంలోకి రాగానే మూతపడ్డ సహకార డెయిరీలు, ఒంగోలు డెయిరీని తెరిపిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలంలోని సోమవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించారు. మాలెపాడులో మొదలైన పాదయాత్ర చెరుకూరివారిపాలెంలో ముగిసింది. పాదయాత్రలో లోకేష్ మాట్లాడుతూ టిడిపి హయాంలో జగన్ పాలనలో పాడి రైతులకు ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడన్నారు. ఒంగోలు డెయిరీని అమూల్‌కి ఇచ్చేశారని, ఇప్పుడు అమూల్ కూడా ఆ డెయిరీని మూసేసిందన్నారు. జగన్ కోఆపరేటివ్ డెయిరీల ఆస్తులను అమూల్‌కి అప్పగిస్తున్నాడని, గతంలో హెరిటేజ్ పాడి రైతుల్ని దోచుకుంటుందని జగన్ ప్రచారం చేశాడని చెప్పారు. ఒంగోలు జాతి ఆవులు, ఎద్దుల అభివద్ధి కోసం జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, టిడిపి హయాంలో పశువులు కొనడానికి సబ్సిడీలో రుణాలు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు జగన్ ఆ పథకాన్ని ఆపేశాడని విమర్శించారు.

### పాడి రైతుల కోసం ఏం చేస్తారు?

'హెరిటేజ్‌లో పనిచేశారు. పాడి రైతుల సమస్యలపై మీకు ఉన్న అవగాహన ▶ 2లో

## గుండ్లకమ్మ గేట్లు వెంటనే నిర్మించాలి

- కాలువలలో పూడికలు తీసి నీరు నింపాలి
- కలెక్టరేట్ వద్ద ఎపి రైతుసంఘం, కౌలు రైతుసంఘం ధర్నా



ధర్నాలో పాల్గొన్న రైతు నాయకులు, రైతులు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు వెంటనే నిర్మించాలని, జుమ్మ చిల్లచెట్లతో నిండిన కుడి, ఎడమ కాలువల పూడికలు తీసి.. నీటిని చివరి భూములకు పంపాలని రైతు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జుజ్జూరు జయంతిబాబు ప్రారంభించి.. మాట్లాడారు. గత సెప్టెంబర్‌లో 3వ గేటు కొట్టుకుపోయిందని, 6,7 గేట్లు దెబ్బతిని నీరంతా సముద్రం పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ఈ పరిస్థితి ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిర్లక్ష్యధోరణిని తెలియజేస్తోందన్నారు. కాలువలలో జమ్ము, చిల్ల చెట్లు ఉన్నా నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు వచ్చి ఆర్భాటం చేశారే తప్ప ఇంతవరకు పట్టించుకోలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రైతుల పోరాటం ద్వారా సాధించుకున్న ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం పట్టించుకోకపోవటం లేదని, ప్రభుత్వానికి ప్రాజెక్ట్‌లపై శ్రద్ధ లేదన్నారు. జిల్లాలో ఉన్న ఏ ప్రాజెక్ట్‌నూ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇది సహించరానిదన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ కనీస బాధ్యతతో వ్యవహరించటం లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యహరించటం రైతులు సహించరన్నారు. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే బాధ్యతగా ఉండాలన్నారు. కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ ప్రాజెక్ట్ దెబ్బతింటే అనేక మంది కౌలు రైతులు దెబ్బతింటారన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ ప్రాజెక్ట్ కింద 80 వేల ఎకరాలు సాగవుతున్నాయని, 43 గ్రామాలలో మంచినీటి సమస్య తీరుస్తుందన్నారు. ఎక్కువ వాణిజ్య పంటలు సాగవుతున్నాయని, కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని, ప్రాజెక్ట్ మరమ్మతులు చేయకపోతే వీరంతా తీవ్రంగా నష్టపోతారన్నారు. ధర్నా అనంతరం డిఆర్‌ఒ ఆర్.శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో రైతు నాయకులు క్రిష్టపాటి చిన్నపురెడ్డి, కనపర్తి సుబ్బారావు, చిరుకూరి వెంకట్రావు, గుండ్లాపల్లి వెంకట శేషయ్య, వరహాలు చౌదరి ప్రసంగించగా, టి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆమంచికి పాముకాటు 4లో

దళితులపై మారణహోమం

## కుల దురహంకారంతోనే..

- కారంచేడు ఘటనతో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ అమలు
- మృతవీరులకు నివాళులర్పించిన నాయకులు



నివాళులర్పిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-చీరాల**

కారంచేడులోని ఆరుగురు దళితులపై పెత్తందారులు కులదురహంకారంతో వెంటాడి నరికి చంపి మారణ హోమం సష్టించారని, ఇది జరిగి నేటికి 38 సంవత్సరాలు గడిచిందని కెవిపిఎస్ నాయకులు అన్నారు. సోమవారం కారంచేడు మతవీరుల 38వ వర్ధంతి సందర్భంగా చీరాల మండలం విజయనగర కాలనీలోని అమరవీరుల రుధిరక్షేత్రం వద్ద కెవిపిఎస్ నాయకులు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ దళితులపై పెత్తందారుల దాడిని ఆనాడు దేశమంతా ఖండించిందన్నారు. ప్రతి సంవత్సరం జులై 17న కారంచేడు మతవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కారంచేడు ఘటన మరువకముందే అప్పట్లోనే మరో ప్రాంతంలో దళితులపై దాడి జరిగిందని, ఈ రెండు ఘటనల నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళిత, ప్రజాసంఘాల నాయకులు చేసిన ఉద్యమాల ఫలితంగానే 1989లో ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్టు అమలులోకి వచ్చిందన్నారు. చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ దళితులపై దాడులు దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయన్నారు. పెత్తందారుల చేతుల్లో దళితులు అసువులుబాస్తూనే ఉన్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు మరింతగా పెరిగాయని చెప్పారు. అదే క్రమంలో హత్యలకు, దాడులకు గురైన వారికి సరైన పద్ధతిలో న్యాయం జరగటం లేదని, నిందితులకు శిక్షలు పడటం లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు చీరాల అధ్యక్ష, కార్యదర్శులు ఎం వసంతరావు, నలతోటి బాబూరావు, వత్తి సంఘాల అధ్యక్షులు పి.కొండయ్య, బి సుబ్బారావు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు పాల్గొన్నారు.

## ఒంగోలు డెయిరీని తెరిపిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

ఏంటి? టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతుల అభివృద్ధి కోసం ఏం చేస్తారు?' అని కొండపికి చెందిన పలువురు రైతులు లోకేష్‌ను ప్రశ్నించారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఫ్లోరైడ్‌తో అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. నారా లోకేష్ మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమకు కూడా పెద్దఎత్తున ప్రోత్సాహం అందించాలనేది టిడిపి విధానమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి రైతులకు పశువులు కొనడం దగ్గర నుండి పశుగ్రాసం, దాణా, మందుల సరఫరా వరకూ అన్నీ సబ్సిడీలో అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామన్నారు.

ఒంగోలు డెయిరీ మూతపడే పరిస్థితి వస్తే రూ.35 కోట్ల గ్రాంట్ ఇచ్చి డెయిరీని నడిపించామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మూసేసిన ఒంగోలు డెయిరీని తిరిగి ప్రారంభిస్తామన్నారు. హెరిటేజ్ కంపెనీ. ప్రైవేట్, ప్రభుత్వ డెయిరీలు ఉన్నప్పుడే పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని సహకార డెయిరీలను అభివృద్ధి చేయాలని తాను బలంగా నమ్ముతున్నానన్నారు. విజయ, సంగం, విశాఖ, విజయ వంటి సహకార డెయిరీలను పెద్దఎత్తున ప్రోత్సాహం అందించాలనేది టిడిపి విధానమన్నారు. జగన్ గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడని, 2019లో గాలిలో కూడా ప్రకాశం జిల్లా ప్రజలు తమ గౌరవాన్ని కాపాడారని, మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటామని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ప్రకాశం జిల్లా యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. కియా, ఫాక్స్ కాన్, హెచ్సీఎల్ చంద్రబాబు బ్రాండ్లు అయితే.. బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ జగన్ బ్రాండ్లు అని ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దనరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతల పాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్‌కుమార్, వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు, నాయకులు ఇంటూరి రాజేష్, ఎంఎం కొండయ్య పాల్గొన్నారు.

**కుంటి మల్లారెడ్డి ప్రతినిధుల వినతి**

మాలెపాడు వాటర్ ట్యాంక్ వద్ద కుంటి మల్లారెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ కులానికి పిచ్చిగుంట్ల అనే పదం తొలగించి కుంటిమల్లారెడ్డి అనే పేరు మార్చాల్సిందిగా కోరారు.

**లోకేష్‌ను కలిసిన పాస్టర్లు**

తిమ్మపాలెం వాటర్ ట్యాంక్ వద్ద పొన్నలూరు మండల పాస్టర్లు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని పాస్టర్లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రార్థనా మందిరాలకు ప్రహరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాస్టర్లకు రూ.10వేలు గౌరవ వేతనం ఇప్పించాలన్నారు.

**తిమ్మపాలెం గ్రామస్తుల వినతి**

తిమ్మపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ సమీపంలోని అటవీ భూమిని తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్నామని, తాము సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని, భూమిపై శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు.

## పాదయాత్రను జయప్రదం చేయాలి : కందుల

**ప్రజాశక్తి-మార్కాపురం**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర ఈనెల 21న మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పాదిలి ప్రాంతానికి చేరు కుంటుదన్నారు. టిడిపి శ్రేణులు బారీ సంఖ్యలో పాల్గొని పాద యాత్రను జయప్రదం చేయాలని ఆయ కోరారు. పాదయాత్రకు మార్కాపురం నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో స్పందన రావాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడాలని, జన సమీకరణ చేపట్టాలన్నారు. 10వేల మందితో లోకేష్‌కు స్వాగతం పలకాలన్నారు. 22న పొదిలిలో లోకేష్ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో 50వేల మందికి తగ్గకుండా జన సమీకరణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ పాల్గొన్నారు.

## చేనేత వృద్ధ దంపతుల ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

చేయిస్తున్నాడు. అయినా రోగం తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఆర్థిక, అనారోగ్య సమస్యలు తాళలేని వద్ద దంపతులు ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయం చుకున్నారు. ఇరుగుపొరుగు వారికి చుట్టాల వారి ఇంటికి వెళుతున్నట్లు చెప్పి మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి బయటకు వచ్చారు. విజయవాడ నుండి చెన్నై వెళ్లే ఎక్స్‌ప్రెస్ కిందపడి ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైలు డ్రైవర్ సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

### సర్టిఫికెట్ పోయినది

గనిపినేని గీత తండ్రి శ్రీనివాసులు కు సంబంధించిన ఎన్.సి.సి సర్టిఫికెట్ నెంబరు ఎ.పి.18 జె.డబ్ల్యు.ఎ.డబ్ల్యు.3883 వెంకటకృష్ణాపురం నుంచి జిల్లెలగుంట వెళ్ళుచుండగా పోయినది. దొరికిన వారు ఈక్రింది చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

గనిపినేని గీత, తండ్రి శ్రీనివాసులు
వెంకటకృష్ణాపురం, మద్దిపూడి మండలం
ప్రకాశం జిల్లా
సెల్ : 7993582955

### డాక్యుమెంట్లు పోయినవి

గుంటూరుజిల్లా, తెనాలి పట్టణం, అగ్నికుల క్షత్రియ వీధి, గంగానమ్మపేట, డోర్ నెం. 7-26-17కు చెందిన సూరిశెట్టి వెంకటేశ్వరరావు, తండ్రి : రెడ్డెమ్మ తెలియజేయునది ఏమనగా మా తాతగారైన తోటకూర వెంకటేశ్వరరావు పేరున భట్టిప్రోలు సబ్ రిజిష్ట్రారు కార్యాలయంలో రిజిష్టరైన 1187/1982, 1287/2000 నెంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్లు జిరాక్స్ నిమిత్తం బైక్‌పై వెళుతుండగా జారిపోయినవి. దొరికిన వారు పై చిరునామాలో అందజేయగలరు.

ఇట్లు
సూరిశెట్టి వెంకటేశ్వర్లురావు,
సెల్ : 7675876673

### మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
### O.S.NO 468/2021

వాడకట్టు సాయి కుమార్ ..వాది
ఎదిరి
అన్నా శివయ్య చనిపోతే ఆయన వారసులు
అన్నా సుజాత మరియు ఇద్దరు .. ప్రతివాదులు

To
D2) మోదాల లక్ష్మి ప్రసన్న, భర్త మల్లిఖార్జున, సహ్యగిరి అపార్ట్మెంట్స్, బెంగుళూరు.
D3) శివపురం మౌనిక భర్త, కిరణ్ కుమార్, కూకట్ పల్లి, హైదరాబాద్.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 10-08-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్నట్ల యితే తెలుపుకునేది. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-07-2023

ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

### BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS :: ONGOLE, PRAKASAM DISTRICT
### ARC No. 10 / 2020

**M/s.Shri Ram Chits (P) Limited,** Chirala, Reprsented by its Manager / Authorised agent. ... Disputant
Vs
**Chapala Padma** & Others ... Opponents

**Notice**

To,
Opp-4). **Chepuri Srinivasulu,** Son of **Parandamaiah,** Hindu, aged 53 years, Asst. Telecom Technician, BSNL Office Vetapalem, R/o Door No.8-496, 40 houses, Epurupalem, Chirala Mandal.

Whereas the above named disputant has instituted a claim for Recovery of **Rs. 3,85,937/-** (Rupees Three Lakhs Eighty Five thousand Nine hundred and thirty seven only) against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) inperson on the **25-07-2023** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

**DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.**

### మహారాజశ్రీ గిద్దలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
### O.S No : 294/2020

యన్నం శ్రీనివాసరెడ్డి .... వాది
యెదిరి
గులుగులూరి వెంకటరెడ్డి ........ ప్రతివాది

To
**ప్రతివాది చిరునామా**
గులుగులూరి వెంకటరెడ్డి S/o రాములురెడ్డి, గులుగులూరివారిపల్లి గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో వాది మీ పై దావా పరిహారంలకు డిక్రీ కోరుచూ దావాను దాఖలు చేసియున్నందున మీకు సమను నిమిత్తం 20-07-2023 వ తేదికి వాయిదా వేసి యున్నారు. కనుక తేదీ 20.07.2023 ఉదయం గం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవ లసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం జరుగుతుందని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 20-07-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా

### Suit Notice
### In The Court of The Principal Senior civil Judge: Bapatla .
### O.S.No. 108/2014

Between:
Pannala Lalitha Kalyani ......Plaintiff
V/S
Boddupalli Surya Narayana murthy, (and others) ......Defendents.

ఈ నెంబరు దావాలో వాది అయిన Pannala Lalitha Kalyani గారు ప్రతివాదుల పై దావా షెడ్యులు దాఖలా ఆస్తిని భాగం పంచమని ఈ దావా దాఖలు చేసికొని యున్నారు. దావాలో 8వ ప్రతివాదికి లోగడ దావా పెట్టుకున్న లాయర్ గారు వకాల్తా వదులు కున్నారు. అందు చేత శ్రీ కోర్టు వారు దావాలో 8వ ప్రతివాదికి Notice నిమిత్తం. ది 24-7-2023 నకు వాయిదా వేసి యున్నారు. మీరు ఆరోజు ఉదయం.10-30 గంటలకు స్వయముగ గాని లేదా ప్లీడరు గారి ద్వారాగాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.. లేని యెడల మిమల్ని expartee చేసి పరోక్షముగ తీర్మానించబడును.

8వ ప్రతి వాది :
Mallampati Anil Kumar , S/o Ramesh Babu ,H.No. 1-3-122, Railpeta, Bapatla.

వాయిదా తేది : 24-7- 2023.

ఇట్లు
వాది తరపు న్యాయవాది
**B.S.R. Krishna Prasad,**
Advocate, Guntur.

### మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
### O.S.NO 218/2022

యాగంటి అలియాస్ యంగటి రాజశేఖర్ ..వాది
ఎదిరి
అయ్యప్పు రాజు రాజేంద్ర కుమార్ ..ప్రతివాది

To
**ప్రతివాది**
అయ్యప్పు రాజు రాజేంద్ర కుమార్, తండ్రి లేట్ చలపతి రావు, R/O బ్రాహ్మణ వీధి, కోమరోలు గ్రామము మరియు మండలము ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 04-08-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-07-2023

ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

### మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
### I.A.NO: 757/2020
IN
### O.S.NO: 123/2010

మేడం వెంకట రమేష్ .. పిటిషనరు / వాది
ఎదిరి
మేడం గంగాధర్ రావు మరి ఒకరు
..రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
(R2) మేడం సురేష్, తండ్రి లేట్ వెంకటేశ్వర్లు, డోర్ నెం : 4-106, మెయిన్ బజారు, తురిమెళ్ళ గ్రామం,కంభం మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఫైనల్ డిక్రీ పిటిషన్ లో పిటిషన్ పరిహారం కోరుతూ పిటిషనరు మీపై ఫైనల్ డిక్రీ కోరుతూ దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 02-08-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపు కునేది. లేనిచో పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలుపడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-07-2023

ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

### మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
### E. P. No. 3/2010
in
### O.S. No. 31/2008.

Between:
Chunduri Rama Rao, son of Nagabhushanam, Hindu, aged about 68 years, business, resident of Varagani Village, Pedanandipadu Mandal, Guntur District, Bapatla JCJC ........Dhr
V/s
1)Addepalli Raghava Rao (Died)
2) Addepalli Seetha Ratnam, wife of late Raghava Rao, Hindu aged about 61 years, resident of Pedanandipadu Village and Mandal, Guntur District, Bapatla JCJC;
3) Addepalli Sreenivasa Rao, son of late Raghava Rao, Hindu, aged about 42 years, Private Employee, resident of Pedanandipadu Village and Mandal, Guntur District, Bapatla JCJC;
4) Addepalli @Gundrathi Lakshmi Devi, wife of Venkata Subba Rao, Hindu, aged about 35 years, resident of Miyapur, Hyderabad, Hyderabad City, Civil Courts;
5)Addepalli @Rachapudi Punyavathi, wife of Vijaya Kumar, Hindu, aged about 38 years, resident of Miyapur, Hyderabad, Hyderabad City Civil Courts. .....J.D.RS

పై నెంబరు అమలులో 1st J.D.R అయిన అద్దేపల్లి రాఘవరావు S/o వెంకట పున్నారావు, R/o పెదనందిపాడు, (Died) తాలూకు స్థిరాస్తిని కోర్టులో ది :2-8-2023వ తేదీన ఉదయం 10-30 గంటలకు బహిరంగ వేలము జరుపబడును. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆ రోజు ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కావలెను. 1st J. D. R. State Bank of India, వరగాని బ్రాంచిలో ది. 2-1-2008 న మార్టిగేజ్ చేసి యున్నారు. మార్టిగేజ్ కి లోబడి వేలం జరుపబడును.

**షెడ్యూలు**

**తూర్పు :** సర్కారు డొంక
**దక్షిణం :** లింగమళ్ళ సుబ్బారావు.
**పడమర :** ఆరమళ్ళ కృష్ణమూర్తి
**ఉత్తరం :** బొల్లా సుబ్బయ్య alias భూషయ్య.
N.B:- In the above said boundaries 1/5th share as per the court orders in E.A. No. 54/2017, dated 07-11-2022.
**వేలం వాయిదా: 2-8-2023**
**ఫరదర్ హియరింగ్: 9-8-2023 .**
**D.H.R. విలువ : Rs. 2,00,000/-**
**Amin విలువ : Rs. 25,00,000/-**

**V.Satya Prasad**
D.H.R. తరపు అడ్వకేట్,
H.No. WB 3-101/2,
Sri Nagar, Bapatla.


ప్రజాశక్తి
3
మంగళవారం 18 జులై 2023

# ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పలు విభాగాల పరిశీలన ● వైద్యులు, రోగులతో మాట్లాడిన ఏలూరి ● మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీకి లేఖ**

**ప్రజాశక్తి-పర్చూరు**

పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి ముఖ ద్వారం వద్ద ఉన్న రోగులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో మౌలిక వసతులను పరిశీలించిన ఆయన ఎక్సరే లేకపోవడం అసంతృప్తి వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.4.50 కోట్లకు పైగా నిధులు వెచ్చించి ఆసుపత్రిని బ్రహ్మాండంగా నిర్మించామన్నారు. కానీ వైసిపి ప్రభుత్వంలో కట్లు కట్టేందుకు క్లాత్ సైతం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని వైద్యులకు సూచించారు.



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

ఆసుపత్రిలో నెలకొన్న అసౌకర్యాలపై ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీకి రాసినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ఎక్సరే మిషన్ ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఒందించి సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను ఆయన ఆప్యాయంగా పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతలపాడుకు చెందిన భారతి, ముసలారెడ్డిలను పరామర్శించారు.

**మైనారిటీ సెల్ నూతన కమిటీ సన్మానం**

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని పర్చూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ నూతన అధ్యక్ష కార్యదర్శులు రసూల్, రియాజ్ బాషాలు ఎమ్మెల్యే ఏలూరికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఆశా'ల ధర్నాపై నిర్బంధాన్ని ఖండించండి: సిఐటియు

**ప్రజాశక్తి-బాపట్ల**

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18వ తేదీ డిఎంహెచ్ఓ కార్యాలయాల వద్ద ధర్నా జరుగుతుందని గత పది రోజుల క్రితమే రాష్ట్ర అధికారులకు జిల్లా అధికారులకు స్థానిక పిహెచ్‌సిల వైద్యాధికారులకు తెలియజేశామని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మజుందార్, సిహెచ్ మణిలాల్ సోమవారం తెలిపారు. ధర్నాను ఎలాగైనా విఫలం చేయాలని ఈ నెల 17 నుంచి 25వ తేదీ వరకు ఎవరికీ ఇటువంటి కార్యక్రమాలు వెళ్లొద్దని ఆశా వర్కర్లకు కిందిస్థాయి అధికారులతో చెప్పించడం సరైన పద్ధతి కాదని అన్నారు. నిర్బంధాలను ఎదిరించి ఆశా వర్కర్స్ మంగళవారం జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఖరీఫ్ వ్యవసాయం పట్ల రైతుల్లో ఆందోళన

**ప్రజాశక్తి-పంగులూరు**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా, ఇంతవరకు వ్యవసాయానికి అనుకూలమైన పరిస్థితులు కనబడకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైందని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందిమళ్ల రామ కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పంగులూరులో జరిగిన రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు వ్యవసాయానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని రామ కోటేశ్వరరావు విమర్శించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు అన్ని రకాల పనులను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చెబుతున్నా ఇంతవరకు రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు రాలేదన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్‌బాబు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన రైతులు అప్పులు పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి ప్రసంగించారు.

## ఓటర్ల చేర్పులు, తొలగింపుపై అప్రమత్తంగా ఉండండి

**ప్రజాశక్తి-బల్లికురవ రూరల్**

ఓట్లు తొలగింపు, నూతన ఓట్లు చేర్పులపై టిడిపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మార్టూరు మండలం జొన్నతాళిలోని గొట్టిపాటి క్యాంపు కార్యాలయంలో చెన్నుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో గొట్టిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ అవినీతి, అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప ఉపాధి, అభివృద్ధి ఊసేలేని వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకు నెల రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వచ్చి


సమావేశంలో మాట్లాడుతున్న గొట్టిపాటి రవికుమార్

ఓటర్ వెరిఫికేషన్ చేపడతారని, బూత్ ఇన్‌చార్జ్‌లు వారి పరిధిలోని టిడిపి సానుభూతిపరుల ఓట్లు ఉన్నాయో లేదో చూడాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే ఇజ్రాయిల్, సీనియర్ నాయకుడు మల్లీనీడి గోవిందరావు, గొట్టిపాటి శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాశక్తి-నిజాంపట్నం**

ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం నిజాంపట్నం-1 సచివాలయం పరిధిలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్ ఖాన్, వైస్ ఎంపీపీ ఉన్నవ చంటి, ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి, సర్పంచ్ పోలేరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## కుందేరును కాపాడాలని కలెక్టరుకు వినతి

**ప్రజాశక్తి-బాపట్ల**

చీరాల నియోజకవర్గంలో చీరాల వేటపాలెం మండలాల పరిధిలో సహజ సిద్ధంగా ఏర్పడిన కుందేరు కాల్వను పరిరక్షించాలని కోరుతూ కుందేరు డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు ఎన్ బాబురావు మాట్లాడుతూ కుందేరు భూమిలో ఉన్న ఆక్రమణ పూర్తిగా తొలగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కుందేరు డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీ నాయకులు గుమ్మడి ఏసురత్నం, ఎంకే శామ్యూల్, గూడూరు శివరాం ప్రసాద్, శీలం వెంకయ్య ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష: డిడి

**ప్రజాశక్తి-వేటపాలెం:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిడి జె రాజదెబోరా తెలిపారు. మండల పరిధిలోని రామన్నపేట-2, వేటపాలెం-2 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రామన్నపేటలో పాల్గొని మాట్లాడారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌కు మొబైల్ అనుసంధానం, రైస్ కార్డులు 614 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ యు అశోక్‌వర్ధన్, ఇఓఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మి ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, ఏపిఓ వి సుధారాణి వేటపాలెంలో ఫిషరీస్ ఏడి కృష్ణకిషోర్, ఎంపిడిఒ కె నేతాజి, డిటి మహేశ్వరి, ఏపిఎం బి శ్రీనివాసరావు, ఏఓ ఐ కాశీవిశ్వనాథం పాల్గొన్నారు.

## సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి: కరణం

**ప్రజాశక్తి-చీరాల:** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలో పలుచోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలిచారు. పట్టణంలోని 30,31,33 వార్డుల్లో శ్మశాన వాటిక అభివృద్ధి, మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణం తదితర పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కుందేరు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా ఎన్ఆర్పిఎం పాఠశాల ప్రాంగణంలో రూ.17.50 లక్షలతో నిర్మిస్తున్న జిమ్ భవనం, పాపరాజుతోటలోని పీహెచ్ ట్యాంక్ వద్ద సీసీ డ్రైన్, కల్వర్టు పనులను, 23వ వార్డులో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులు తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వార్డు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తిచేసి చీరాల ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తీసుకొస్తానని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఏఈ కె రవి, విద్యుత్తు డీఈ టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షతో సమస్యల పరిష్కారం: బాచిన

**ప్రజాశక్తి-బల్లికురవ రూరల్**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించటమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని తీసుకువచ్చారని, ఈ పథకం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని వైదన, కొప్పరపాలెం గ్రామంలో సురక్ష పథకం ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ జనం సంక్షేమం కోసం జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని జగనన్నకు ప్రజలంతా మరొకసారి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, వైదన గ్రామ సర్పంచి మేడా జయలక్ష్మి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి తహశీల్దారు రవిబాబు, ఎంపీడీవో కృష్ణ, పంచాయతీరాజ్ హనుమంతరావు, నాయకులు మేడా శివదుర్గ, కే శంకర్‌రెడ్డి, జి సీతారెడ్డి, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-పర్చూరు**

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పర్చూరు, యద్దనపూడి, మార్టూరు మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేసుకునేందుకు జిల్లా అధికారుల నుంచి అనుమతి వచ్చిందని సిడిపిఓ జి సుభద్ర తెలిపారు. 2 అంగన్‌వాడీ కార్యకర్తలకు, 9 మంది సహాయకులు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. శ్యామలవారిపాలెం 1 (ఓ.సి), సూరావారిపల్లెలో కార్యకర్త 1 (ఓ.సి), సహాయకుల ఖాళీలు నూతలపాడు (ఓ.సి), జొన్నతాళి-2 (బి.సి.బి), (ఎస్.సి), దర్శి (ఓ.సి), రాజుపాలెం (ఎస్.సి), వరపర్ల-2 ఆదిఆంధ్రకాలనీ (ఎస్.సి), క్యారిగుంట్ల (ఎస్.సి), చిలుకూరివారిపాలెం (ఓ.సి), గన్నవరం (ఎస్.సి) ఖాళీలకు అర్హులైన అభ్యర్థులు 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పర్చూరులోని సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## నాగులపాలెం చెరువును నీటితో నింపుతాం

**ప్రజాశక్తి-పర్చూరు:** పర్చూరు మండలం నాగులపాలెం హరిజనవాడ చెరువు 15 సంవత్సరాల క్రితం చెరువును శుభ్రం చేశారు. నాటి నుంచి నేటి వరకు చెరువు జోలికి ఎవ్వరూ రాలేదు. ప్రస్తుతం వారం రోజుల్లో సాగరు నీరు వస్తున్నందున అపరిశుభ్రంగా చెరువులో ఉన్న పాత నీరును మోటార్ల ద్వారా బయటకు పంపి బ్లీచింగ్ వేసి శుభ్రం చేయనున్నట్లు సర్పంచ్ దాసి సుధారాణి తెలిపారు. సాగరు నీరు వచ్చిన వెంటనే చెరువును నింపి గ్రామ ప్రజలకు తాగునీరు అవసరాల కోసం ఉపయోగిస్తామని సర్పంచ్ సుధారాణి వివరించారు.


పర్చూరులో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

## విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

**ప్రజాశక్తి-పర్చూరు**

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో పర్చూరులోని రోటరీ భవనం వద్ద విద్యార్థినులకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని 57 సైకిళ్లను అందజేశారు. రోటరీ వారు చేస్తున్న సేవలను అందిపుచ్చుకొని విద్యలో రాణించాలని కోరారు. పర్చూరు ప్రాంత ప్రజలకు రోటరీ క్లబ్ వారు మంచినీటి పథకాల నిర్వహణ, ప్రజా మరుగుదొడ్లను చక్కగా నిర్వహిస్తూ మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. పర్చూరు రోటరీ క్లబ్‌ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పర్చూరు, కారంచేడు మండలంలోని స్కూళ్లకు సైకిళ్లను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కొల్లా నరేంద్ర కుమార్, పాబోలు ఉదయ భాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, భవనం రాజగోపాల్ రెడ్డి, దండా శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, ఏవీ కృష్ణారావు, పాబోలు వెంకన్న, ధూళిపాల సత్యం, కోమటి ఆంజనేయులు, కాసా అశోక్, కారుమూడి సుబ్బారెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు, యాజమాన్యం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

**ప్రజాశక్తి-భట్టిప్రోలు:** అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వేమూరు, భట్టిప్రోలులో ఆయా, కార్యకర్త పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేమూరు-5కు బిసి 'ఇ' అభ్యర్థులు, భట్టిప్రోలు-8 లోని భట్టువారి వీధి సెంటర్‌కు బిసి 'బి' మహిళా అభ్యర్థులు ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఆయా పోస్టుకు 7వ తరగతి పాసై ఉండాలని, కార్యకర్త పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండి అదే గ్రామానికి చెందిన కోడలిగా ఉండాలన్నారు.

# నిందితులను శిక్షించాలని టిడిపి నిరసన

**ప్రజాశక్తి-చీరాల**

విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ గౌడ్ మృతికి కారకులైన నిందితులను తక్షణమే ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. చెరుకుపల్లి మండలం రాజోలులో హత్యకు గురైన ఉప్పాల అమర్నాథ్ గౌడ్ హత్య కేసులో ఆ కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని గడియారం స్తంభం కూడలిలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్లకార్డులను చేతబూని నిరసనను తెలియజేశారు. టిడిపి బీసీ సెల్ జోనల్-3 సమన్వయకర్త తమ్మిశెట్టి రమాదేవి, బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కౌతరపు జనార్ధన్ రావు, పట్టణాధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. హత్యకు కారణమైనవారిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఈ కేసుపై సక్రమంగా పట్టించుకోకపోవటం దారుణమని మండిపడ్డారు. కార్యక్రమంలో గంజి పురుషోత్తం, పులిమి శివకోటి మోహనకృష్ణ, తేలప్రోలు నాగేశ్వరరావు, అడ్డగడ రామయ్య, పులిపాటి శేఖర్, శివనాగమల్లేశ్వరి, లావేటి శ్రీనివాసతేజ, దగ్గుబాటి వెంకట్రావు, తేలప్రోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చీరాల గడియార స్తంభం సెంటర్లో టిడిపి నాయకుల నిరసన

## మీడియా సమాజానికి దిక్సూచి: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

మీడియా సమాజానికి దిక్సూచిలాగా వ్యవహరించాలని కలెక్టరు పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరాలకు మీడియా అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం సోమవారం కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. బాపట్ల జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారిగా మీడియా వారికి అక్రెడిటేషన్లు ఇవ్వడం సంతోషదాయకమని కలెక్టరు అన్నారు. మీడియా వారికి హెల్త్ కార్డులు జారీ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీపై చేర్పించే అంశాన్ని నిబంధనలు అనుసరించి చర్యలు తీసుకుంటామన్నారు. మీడియా అక్రెడిటేషన్లను బాపట్ల జిల్లాలో తొలిసారిగా ఇస్తున్నామని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు కె సుభాషిణి చెప్పారు. పారదర్శకంగా కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో తొలిజాబితా కింద 216 అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌర సంబంధాల అధికారి టి మోహన్ రాజు, పౌర సంబంధాల అధికారి కె కిరణ్ కుమార్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


నవ్యను అభినందిస్తున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

## తెలుగు పిజి సెట్‌లో నవ్యకు స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

తెలుగు పిజి సెట్‌లో కాకుమాను నవ్యకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు లభించింది. ఈ మేరకు పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నవ్యకు జరిగిన అభినందన సభలో రాష్ట్ర ఐద్వా కార్యదర్శి డి రమాదేవి పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన చేసే నేటి తరుణంలో తెలుగులో సరిగా మాట్లాడలేక సతమతమవుతున్నారని, అలాంటిది తెలుగుపై మక్కువతో నవ్య తెలుగు పండిట్‌గా మొదటి ర్యాంక్ సాధించటం అభినందనీయమని అన్నారు. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నవ్యకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని కమిటీ సభ్యులు నర్రా బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకుమాను నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకట శివరావు, మద్దూరి రమణ, భువనేశ్వరి, శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

## హౌసింగ్ ఇఇ బసవయ్యకు ఘన నివాళి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు (అమృతలూరు)**

మండలంలోని మూల్పూరు గ్రామానికి చెందిన విశ్రాంత గృహ నిర్మాణ శాఖ ఇఇ కొల్లూరు బసవయ్య సంస్మరణ సభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ సేవా దృక్పథం, అంకితభావంతో పని చేసిన వ్యక్తి బసవయ్య అని కొనియాడారు. బసవయ్య కుటుంబానికి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుల సమస్యలను పరిష్కరించాలి: ఎస్‌పి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

వృద్ధులు, మహిళల సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఎస్‌పి వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్‌పి స్పందన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు వేల్పుల సరోజిని అంగవైకల్యంతో బాధపడుతూ వీల్ చైర్లో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ నిర్వహిస్తున్న స్పందనకు రాగా వీల్ చైర్ లేనిదే నడిచే స్థితిలో ఆమె లేకపోవడంతో ఆమె పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న జిల్లా ఎస్‌పి కిందికి వచ్చి ఆప్యాయంగా ఆమెను పలకరించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారణ జరిపి ఆమె సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి మహేష్, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య పాల్గొన్నారు.

## డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లించాలని ధర్నా

**ప్రజాశక్తి-కొల్లూరు:** కొల్లూరు మండలం క్రాప గ్రామంలో పోస్టాఫీసులో సుమారు 60 మంది పైగా చేసుకున్న 30 లక్షల డిపాజిట్లను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొల్లూరు హెడ్ పోస్టాఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ క్రాప పోస్టాఫీస్‌లో గత 18 నెలల క్రితం దళితులు, పేదలు దాచుకున్న సొమ్మును పోస్టుమాస్టర్ ఎం శరత్‌కు డిపాజిట్ చేశామని తెలిపారు. సుమారు రూ.30 లక్షలకు పైగా ఓచర్లు సరిలేక, కట్టిన డిపాజిట్ ఏమైందో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇటీవల సమాచారాన్ని వెలుగులోకి తీసుకువచ్చి పేదలు కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేయగా రూ.15 లక్షలు కట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. దీంతో పోస్ట్ మాస్టర్ శరత్ అమౌంట్ మొత్తం బాపట్ల హెడ్ ఆఫీస్‌లో ఉండే పోస్టుమాస్టర్ నూకరాజుకు చెల్లించినట్లు చెప్పారని, నూకరాజు ఆ అమౌంటును నేటికీ క్రాప బాధితులకు చెల్లించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆ సొమ్మును చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోస్టాఫీసుకు తాళం వేసి రోడ్డుపై బైఠాయించేందుకు సిద్ధమయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రాజ్యలక్ష్మి పోలీస్ సిబ్బందితో ధర్నా ప్రాంతానికి చేరుకొని నూకరాజుతో మాట్లాడి ప్రతి ఒక్కరూ సొమ్మును చెల్లించే విధంగా హామీ తీసుకుని బాధితలతో ఆందోళన విరమింపచేశారు. ఈ నెల 31వ తేదీలోగా ప్రతి ఒక్కరి సొమ్మును నూకరాజు చెల్లించే విధంగా ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు రాజు, సీతా మహాలక్ష్మి, తిరుపతమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పోస్టాఫీసు ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

## సొనపోరంబోకు భూమిలో ఇసుక అక్రమ తవ్వకాలు

**ప్రజాశక్తి-వేటపాలెం**

సొన పోరంబోకు భూమిలో ఇసుక అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయాలని వేటపాలెం మండల జడ్‌పిటిసి సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వినతిపత్రంలోని వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో పుల్లరిపాలెం గ్రామ సర్వే నంబర్ 102లోని దాదాపు 20 ఎకరాల సొన పోరంబోకు భూమిలో గల ఎత్తయిన ఇసుక దెబ్బలను కొన్ని రోజులుగా పందిళ్లపల్లి గ్రామ నివాసి పల్లపోలు శ్రీనివాసరావు అక్రమంగా భారీ యంత్రాలతో పగలు రాత్రి నిరంతరంగా టిప్పర్లు ట్రాక్టర్లతో తవ్వకాలు జరిపి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ విషయం గురించి సంబంధిత గ్రామస్తులు వారిని అడగగా సదరు తవ్వకాలకు బాపట్ల జిల్లా కలెక్టర్ నుంచి అనుమతులు ఉన్నాయని చెబుతూ అత్యంత ప్రమాదకర స్థాయిలో తవ్వకాలు జరిపి రవాణా చేస్తున్నారు. ఈ విషయం గురించి సంబంధిత వేటపాలెం తహశీల్దారుకు ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఈ భూమి పందిళ్లపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న గ్రామస్తుల ఇళ్లకు సుమారు 100 మీటర్ల లోపు ఉంటుంది. భూమికి 300 మీటర్లు సమీపంలో పుల్లరిపాలెం మంచినీటి స్కీము, ఊట బావి ఓవర్ హెడ్ ట్యాంకు ఉన్నాయి. భూమికి తూర్పున కుందేరులో ప్రవహించే ఉప్పు నీరు, వరదలు, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఈ ఇసుక దిబ్బలు లేకపోయినట్లయితే సమీపంలోని గ్రామాలలోకి ఉప్పు నీరు వచ్చి భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెరిశెట్ల పద్మజ, రామన్నపేట వార్డు నెంబర్ బులసల రామలక్ష్మి పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల మహాసభ పోస్టరు ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నిజాంపట్నం:** తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రేషన్ డీలర్ల మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు రేషన్ డీలర్ల నాయకులు ఆహ్వాన పత్రం అందించి మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. సోమవారం నిజాంపట్నంలోని ఎంపీ మోపిదేవి స్వగృహంలో మహాసభ పోస్టర్‌ను మోపిదేవి, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, రేషన్ డీలర్ల అధ్యక్షుడు టి రవిచంద్రరెడ్డి, డీలర్ల నాయకులు రహమాన్, బాపనయ్య, శ్రీను పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే 'ఆమంచి'కి పాముకాటు

- మెరుగైన వైద్యం కోసం మణిపాల్ వైద్యశాలకు తరలింపు
- ప్రస్తుతం ఆమంచి పరిస్థితి నిలకడగానే ఉందన్న వైద్యులు

**ప్రజాశక్తి-చీరాల**

మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ సోమవారం పాముకాటుకు గురయ్యాడు. ఆమంచి వర్గీయులు తెలిపిన వివరాల ప్రకారం.. వేటపాలెం మండలం పందిళ్లపల్లి లోని రొయ్యల చెరువుల వద్ద సోమవారం రాత్రి వాకింగ్ చేస్తుండగా చెట్లపొదల్లో నుంచి పాము ఒక్కసారిగా వచ్చి కరవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పరిస్థితి గమనించిన ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు వెంటనే ఆయన వాహనంలోనే శరవేగంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆపాటికి సమాచారం అందుకున్న చీరాల ప్రాంతంలోని ప్రముఖ వైద్యులు వైద్యశాల వద్దకు చేరుకొని ప్రభుత్వ వైద్యులుతో కలిసి ప్రత్యేక చికిత్సలు అందించారు. దీంతో వైద్యులు సిబ్బంది కలిసి కృష్ణమోహన్‌కు పాముకాటుకు విరుగుడు చికిత్సను అందించారు. ఆపాటికి ఆయన పరిస్థితి మెరుగుపడగా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆయన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యసేవల కోసం ఆమంచిని విజయవాడలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కృష్ణమోహన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమంచి అనుచరులు, నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.


చికిత్స పొందుతున్న ఆమంచి కృష్ణమోహన్

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-రేపల్లె:** రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్ రిఫరెన్స్ లేకుండా స్కానింగ్‌లు చేయవద్దని, అవసరమైన గర్భిణులకు మాత్రమే స్కానింగ్ చేయాలని ఆర్డీవో జగన్నాథం పార్థసారథి చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిసిపిఎన్‌డిటి యాక్ట్ కమిటీ మీటింగ్ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం అమలుపై సలహా మండలి సమావేశం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగన్నాథం పార్థసారథి మాట్లాడుతూ.. స్కానింగ్ చేసేటప్పుడు గర్భిణి అనుమతి తీసుకోవాలని, అనుమతి ఎట్టి పరిస్థితుల్లో కూడా లింగ నిర్ధారణ చేయవద్దన్నారు. ఈ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే డాక్టరుకు, చేయిస్తే ఆ కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తారని చెప్పారు. వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనదని, మనిషి ప్రాణాలను కాపాడే మహత్తర అవకాశం దేవుడు వైద్యులకు, వైద్యశాఖలో పనిచేసే సిబ్బందికి కల్పించారని ఆయన అన్నారు. బాల బాలికలిద్దరూ సమానమేననే భావం కల్పించాలన్నారు. గర్భిణులు టెన్షన్ పడవద్దని, ఆరోగ్యం పట్ల, తీసుకోవాల్సిన మందులు, ఆహారం, విశ్రాంతి గురించి డాక్టర్లు మంచి సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రోహిణి డీఎస్పీ మురళీకృష్ణ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య, డాక్టర్ సురేంద్రనాథ్, డాక్టర్ సుధాకర్, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ పార్థసారథి

## అర్జీలపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జగనన్నకు చెబుదాం, స్పందనలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అన్నారు. స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో 137 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కారమార్గం చూపగా, కొన్నిటిని పరిశీలించాలని, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పునరావృతమయ్యే అర్జీలపట్ల అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీశివజ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద 'వెలిగొండ' నిర్వాసితుల ధర్నా

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చే పరిహారంలో 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల సంఘం కార్యదర్శి గాలి వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారంలో 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 2008లో ప్రారంభించిన శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్‌లో 11 గ్రామాలు ముంపుకు గురై ఆనాడు ఎనకమిక్ సర్వే ద్వారా 4,517 మందిని గుర్తించి 2009 ఆగస్టు నాటికి గ్రామ సభల ద్వారా 2,700 మందిని అర్హులుగా నిర్ణయించారన్నారు. మొత్తం 7,230 మందిని 2019 నాటికి అర్హులుగా గుర్తించారాన్నరు. 2019 నుంచి 2013 ఆక్టోబర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నీళ్ళు వదులుతామని ప్రకటన ఇచ్చే నాటికి 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు సుమారు 800 మందిని అర్హులుగా గుర్తించలేదన్నారు. వీరిని కూడా అర్హుల జాబితాలో చేర్చించాలని డిమాండ్ చేశారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి రూ.1000 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో 2019 ఆగస్టు నాటికి అర్హులను ప్యాకేజీలో చేర్చాలన్నారు. గొట్టిపడియ, అక్క చెరువు, గుండ్లంచర్ల, కాటమరాజు తండాకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, నిర్వాసితుల కుటుంబాలలో అర్హులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు బుర్ర చిన్న వెంకటేశ్వర్లు జివిజి. నాగభూషణం, ఇడుగుల చిన్న యోగిరెడ్డి, జి.ఆదినారాయణ, వేసాని శ్రీనివాస రెడ్డి, రాచకొండ శ్రీనివాసులు, టి.కోటిరెడ్డి పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

## స్కిల్ హబ్స్‌తో ఉపాధి : మంత్రి

**ప్రజాశక్తి-కొండపి**

నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మెరుగు నాగార్జున తెలిపారు. స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంత్రి , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సర్టిపికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్ హబ్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ స్కిల్ హబ్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం శుభపరిణామన్నారు. ఉద్యోగాలు పొందిన వారందరూ క్రమ శిక్షణ , ఆత్మ స్థైర్యంతో , మెలకువలతో ఉద్యోగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ,జిల్లా స్థాయి అదికారులు, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి , కలెక్టర్

## సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కొండపి**

స్థానిక సమస్యలకు స్వతరమే పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక కామేపల్లి రోడ్డులోని శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయిలో స్పందన (జగనన్నకు చెబుదాం) కారక్రమం నిర్వహించారు. పెరిదేపి గ్రామంలో సుమారు 120 అసైన్‌మెంట్ పట్టాలు ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి లబ్ధిదారులకు హక్కులు కల్పించాలని సిపిఎం మండల నాయకుడు కెజి.మస్తాన్ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 300 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను అర్జీదారులకు వివరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, కనిగిరి ఆర్‌డిఒ అజయ్‌కుమార్, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కొండపి నియోజకవర్గ ప్రత్యేక అధికారి నారదముని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

**ప్రజాశక్తి-దర్శి**

ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత విద్యార్థులు ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దర్శి నియోజకవర్గమాజీ కార్యదర్శి కోటిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం వరకూ ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. అందుకుగాను విద్యార్థులు వద్ద నుంచి అడ్మిషన్లు సమయంలో ఫీజులు కట్టించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హేమంత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. **కనిగిరి :** హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎఎస్ఎఫ్ఐ నాయకుడు వెంకటేష్ డిమాండ్ చేశాడు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కళాశాలలో చదువుకునే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వకుండా బయట మార్గెట్‌లో కొనుగోలు చేయాలని చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేయాలి

**మార్కాపురం :** వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్యాకేజీ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ నిర్వాసిత పోరాట కమిటీ కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి, నిర్వాసిత సంఘ నాయకులు వెలిగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ చెన్నయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెరుగైన ప్యాకేజీ తక్షణమే ఇచ్చేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. కటాప్ తేదీ గ్రామాలు ఖాళీ చేసే సమయం వరకూ పొడింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, టి.కోటిరెడ్డి, ఇరుగుల కాశిరెడ్డి, ఆదినారాయణ, నాగబ్రహ్మం పాల్గొన్నారు.


అర్జీ అందచేస్తున్న గాలి వెంకటరామిరెడ్డి


డాక్టరేట్ అందుకుంటున్న అంకారావు

## పల్లపు అంకారావుకు డాక్టరేట్

**ఒంగోలు కలెక్టరేట్ :** ఒంగోలుకు చెందిన గాయత్రి చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లపు అంకారావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. అంకారావు హైదరాబాద్ కేంద్రంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన విజయవాడ డాక్టర్ ఆఫ్ ద బెస్ట్ సోషల్ సర్వీస్ హెూప్ తీయలాజికల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు డాక్టరేట్‌ను అందజేశారు. మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని పల్లపు అంకారావు చెప్పారు. .

## విద్యార్థినులకు అభినందనలు

**చీమకుర్తి :** మండల పరిధిలోని గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. 9వ తరగతి విద్యార్థినులు నెప్పల ప్రసన్న, పావులూరి అఖిల ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండి శ్రీనివాసరావు, పూర్వ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థినులకు ఎన్ఎంఎంఎస్ పత్రాలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమ శ్రీనివాసరావు, వసంతరావు, శ్రీను జయప్రదపాల్గొన్నారు.

## క్రైస్తవుల నిరసన ర్యాలీ

**దొనకొండ :** దేశంలో క్రైస్తవుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని, క్రైస్తవులకు భద్రత కరువైందని ఐక్య క్రైస్తవ సమాజం నాయకులు విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న మారణ హోమాన్ని నిరసిస్తూ మండల క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో క్రైస్తవులు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు సువర్ణకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కార్యకర్తలు ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన చర్చీల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పాదయాత్ర

**ప్రజాశక్తి-పొదిలి**

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతంగా సాగుతోందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయాత్త కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకటనారాయణ బాబు, మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, కార్యదర్శి శ్రీను, తెలుగు యువత మండల కార్యదర్శి పోపూరి నరేష్, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పేరం బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొన్నలూరు మండలంలో లోకేష్ పాదయాత్ర

**ప్రజాశక్తి -శింగరాయకొండ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలంలో కొనసాగుతుంది. మాలపాడు వద్ద ఉన్న నారా లోకేష్ బస నుంచి బయటికి రాగానే దాదాపు రెండు గంటల పాటు నారా లోకేష్‌తో టిడిపి సెల్ఫీలు దిగారు. సాయంత్రం ఐదు గంటలకు మొదలైన పాదయాత్ర రైతులు సమస్యల వింటూ మహిళలతో మాట్లాడుతూ ముందుకు సాగుతోంది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామితో మాట్లాడుతూ పాదయాత్ర సాగుతుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామంటూ లోకేష్ రైతులకు తెలిపారు.


నారా లోకేష్‌తో సెల్ఫీ దిగుతున్న మహిళలు


నారా లోకేష్‌తో టిడిపి నాయకులు

## కంప్యూటర్ బహూకరణ

**ప్రజాశక్తి-పామూరు**

పామూరుకు చెందిన పబ్బర్తి వెంకట నారాయణ పుట్టినరోజు సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలకు సోమవారం కంప్యూటర్ బహూకరించారు. అదేవిధంగా విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కటికం సౌజన్య, దాత పబ్బర్తి వెంకటనారాయణ, ఉపాధ్యాయులు శైల, వాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-దర్శి**

దర్శి నియోజకవర్గం టిడిపి బీసీ కమిటీ అధ్యక్షుడిగా దొనకొండ మండలానికి చెందిన మోడీ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా దర్శికి చెందిన నీలిశెట్టి వెంకట నారాయణ ఎన్నికయ్యారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు నాదెళ్ల బ్రహ్మయ్యచౌదరి ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, నాగులపాటి శివకోటేశ్వరరావు, బి.శ్రీను, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

అంతర్జాతీయ లాడే సందర్భంగా స్థానిక లోటస్ హైస్కూల్‌లో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు పలు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లోటస్ హైస్కూల్ కరస్పాండెంట్ నక్కా శ్రీనివాసులు, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాశక్తి-పొదిలి**

దర్శి వద్ద సాగర్ కాలువలో బస్సు బోల్తాకొట్టిన ఘటనలో మృతిచెందిన మృతుల కుటుంబాలను టిడిపి నాయకులు సోమవారం పరామర్శించారు. బాధితులను పరామర్శించిన వారిలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, గిద్దలూరు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, బిన్.విజయ్ కుమార్, టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు ఆపాలని వినతి

**ప్రజాశక్తి- దొనకొండ**

దొనకొండలో ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలోని ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలు కట్టుతున్నారని, వాటిని నిలుపుదల చేయాలని కోరుతూ వైసిపి మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాదాపురం రెవెన్యూ పరిధి లోని సర్వేనెంబర్ 216లోని నాలుగు ఎకరాలను గతంలో కొందరు వ్యక్తులు చదును చేసి ఆక్రమణకు పాల్పడుతుండగా తాము తహశీల్దారు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆదే భూమిలో కొందరు రాత్రుల్లో గుంతలు తీసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కోప్షన్ గఫార్, గొంగటి పోలిరెడ్డి పాల్గొన్నారు.

## హరిబాబుకు జూపూడి పరామర్శ

**టంగుటూరు :** టంగుటూరు జడ్‌పిటిసి ప్రతినిధి మన్నం హరిబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హరిబాబును పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మన్నం అరుణ కుమారి, హరిబాబు సతీమణి మన్నం రాధ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

**ప్రజాశక్తి- కంభం రూరల్**

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని తురిమెళ్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** మండల పరిధిలోని గోళ్లవిడిపి, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దారు విజయ భాస్కర్, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు.వ ండల పరిధిలోని ఐనముక్కల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ, డిప్యూటీ తహశీల్దారు అరుణాదేవి, ఎఒ జవహర్‌లాల్ నాయక్, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య పాల్గొన్నారు. **మార్కాపురం :** 16వ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి



కంభంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

శ్రీనివాసరెడ్డి, 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్, వైసిపి నాయకులుమౌలాలి, షేక్ కరీంబాషా పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోనూ జగనన్న సురక్ష కారక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 2వ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్ సుభాని పాల్గొన్నారు. **శింగరాయకొండ** : మండల పరిధిలోని మూలగుంటపాడు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ తన్నేరు సుబ్బారావు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని రేగుమానుపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి వై.చిన్నమ్మి పాల్గొన్నారు.

**గిద్దలూరు :** గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్, కొనగలవీడు రోడ్ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ రామకష్ణయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** మండల పరిధిలోని రాజుపాలెం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డాక్టర్ పి.సుజాత , తహశీల్దారు రమణారావు, ఇఒఆర్‌డి బాలచెన్నయ్య , వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, సర్పంచి కొండూరి పోలమ్మ , గ్రామ పెద్దలు గోల్కొండ సుబ్బారెడ్డి , కొండూరి చిన్న గోవింద్, ఎంపిటిసి ఉప్పుటూరి కోటేశ్వరరావ పాల్గొన్నారు. **దర్శి :** మండల పరిధిలోని బొట్లపాలెం, చందలూరు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, సర్పంచులు గంధం యల్లమంద, మారెళ్ల రమణ, ఎంపిటిసి అన్నం సత్యనారాయణ ,పాల్గొన్నారు. **ఒంగోలు సబర్బన్ :** 21వ డివిజన్ జగన్న సురక్ష సభ అంబేద్కర్ భవన్‌లో కార్పొరేటర్ యనమల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్ము రవిచంద్ర, కార్పొరేషన్ ఆర్ఒ మధుసూదన్‌రావు పాల్గొన్నారు. 22వ డివిజన్ సురక్ష సభ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న కృష్ణుని గుడి వద్ద నిర్వహించారు.

## పాదయాత్ర విజయవంతానికి ఏర్పాట్లు

**ప్రజాశక్తి-పిసిపల్లి**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య తెలిపారు. పాద యాత్రకు స్వాగతం పలికేందుకు మండల పరిధిలోని పాలేటిగంగమ్మ దేవస్థానం వద్ద బారీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని అన్ని పంచాయతీల నుంచి జన సమీకరణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెదఅలవలపాడు అంకమ్మ గుడి వద్ద రాత్రి బస చేసే ప్రాంతానికి ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.



స్వాగత ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర



ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. గంగమ్మ గుడివద్ద స్వాగత ఏర్పాట్లను పారిశ్రామిక వేత్త కోటపాటి జార్దన్‌రావుతో కలిసి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. పెదఅలవలపాడు వరకూ పువ్వాడి నాగరాజు ఆధ్వర్యంలో జెండాలు భారీగా సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు ఏనుగంటి నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు కశ్శిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వుండేల పిచ్చిరెడ్డి, మూలే సత్తిరెడ్డి, కె.వీరయ్య, పొల్లా శ్రీరాములు, వడ్డెంపూడి వెంకటేశ్వర్లు, యడవలిల మాజీ సర్పంచి నారపురెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలినేనికి స్వాగతం

**కనిగిరి :** అమెరికా పర్యటన ముగించుకొని హైదరబాదుకు వచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి హను మంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం స్వాగం పలికారు. కనిగిరి నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి కృషిచేయాలని దద్దాలకు ఈ సందర్భంగా బాలినేని సూచించారు. అనంతరం బాలినేని కుమారుడు ప్రణీత్‌రెడ్డికి దద్దాల నారాయణ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. బాలినేనికి స్వాగతం చెప్పిన వారిలో హాజీపురం మాజీ సర్పంచి గొబ్బిళ్ల శ్రీనివాసులు, చలువాది నారాయణ తదితరులు ఉన్నారు. **దర్శి :** మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాదు వచ్చారు. ఈ సందర్భంగా బాలినేనిని తాళ్ళూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలరు విసిరెడ్డి, బెల్లంకొండవారిపాలెం సర్పంచి పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎఒ వెంకట శేషమ్మ

## విద్యుత్ బాదుడు ఆపాలి : సిపిఎం

**ప్రజాశక్తి- కంభంరూరల్**

విద్యుత్ ఛార్జీల బాదుడు ఆపాలని, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు ఛార్జీల పేరుతో భారం మోపుతున్నదని ఆరోపించారు.అసలు కంటే అదనపు చార్జీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గహాలకు, వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. దీంతో వినియోగదారులు, రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్ ,ధరలు పెరుగుదలతో కొనలేక తినలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతుందని విమర్శించారు. గత నాలుగేళ్లలో సుమారు రూ.25 వేల కోట్ల భారం ప్రజల నెత్తిన మోపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి టి. దానం, సభ్యులు ఎంఎస్.బేగ్, ఎం.వెంకట్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోట తిరుపతి రావు

## పంటల సాగపై రైతులకు శిక్షణ

**ప్రజాశక్తి- రాచర్ల**

మండల పరిధిలోని చిన్నగానిపల్లి, ఆరవీటికోట గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఒనరుల కేంద్రం ఎఒ వి.వెంకట శేషమ్మ మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఎఒ శైలజ రాణి మాట్లాడుతూ రైతులు సేంద్రీయ ఎరువులు వినియోగించి రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఎఒ షేక్ అబ్దుల్ రఫీ, చిన్నగానిపల్లి గ్రామ సర్పంచి పగడాల రమేష్ ,ఆకవీడు గ్రామ సర్పంచి తలపాటి దేవదానం, ఎంపిటిసి పోతిరెడ్డి విమలమ్మ, నీటి సంఘం అధ్యక్షులు, గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు ,వెలుగు సిసిలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
మంగళవారం 18 జులై 2023

# ధ్రువీకరణ పత్రాలు అందించడమే 'సురక్ష' ధ్యేయం



చెరుకూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఆమంచి

**ప్రజాశక్తి-సంతమాగులూరు**

సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని ఏల్చూరు, కొప్పరం సచివాలయాల పరిధిలో జరిగిన సోమవారం జరిగిన సురక్ష శిబిరాలో ఆయన పాల్గొని ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలలో 99శాతం పూర్తి చేశారన్నారు. అయినా అర్హులెవరికైనా లబ్ధి చేరకుండా ఉంటే, అలాంటి వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వమే ప్రతి గడపకూ వెళ్లి సమస్యలు పరిష్కారించే వేదిక జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. సురక్ష ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద, తహశీల్దారు టి ప్రశాంతి, ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, ఈఓఆర్‌డి బ్రహ్మనాయుడు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, ఎంపీటీసీ ఓరుగంటి కోటిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురుయాదవ్, అట్లా పెద్ద వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

**నగరం:** మండలంలోని ఏలేటిపాలెం, సిరిపూడి గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 అన్ని రకాల సర్టిఫికెట్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన 4సంవత్సరాల కాలంలో ఈసిరిపూడి గ్రామంలో రూ.9కోట్ల పైచిలుకు వివిధ రకాల పథకాల ద్వారా అందించినట్లు తెలిపారు.

**పర్చూరు :** మండలంలోని కొత్తపాలెంలో చెరుకూరు గ్రామ సచివాలయం-2 పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. 950 ధ్రువపత్రాలను అర్హులకు అందజేశారు. సభకు గ్రామ సర్పంచ్ పాలపర్తి సంపూర్ణమ్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ విజయమ్మ, తహశీల్దారు కె సంధ్యశ్రీ, ఇఓఆర్‌డి రవి, మండల ఉపాధ్యక్షులు పాలేరు వీరయ్య, ఇఓలు కొసన సత్యనారాయణ, గౌస్ మొహిద్దీన్, విఆర్ఓ షేక్ హుసేన్, చెరుకూరు ఉప సర్పంచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.



ఏల్చూరులో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న కృష్ణ చైతన్య

## వికలాంగ బాలల సమాచారం సేకరించండి

**ప్రజాశక్తి-సంతమాగులూరు**

వికలాంగ విద్యార్థులు బడిలో ఉన్నా లేకపోయినా మూడు సంవత్సరాలు దాటి, 18 సంవత్సరాల లోపు వారి పూర్తి వివరాలను సేకరించాలని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు కోరారు. సోమవారం సంతమాగులూరులోని ఎంఆర్‌సి భవనంలో దివ్యాంగుల విద్యార్థులకు సంబంధించిన సర్వే కోసం ఐఇఆర్పిలు, సిఆర్పిలు, పిటిఐలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి గ్రామాలలో వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజూ సచివాలయాల వారిగా ఎంతమందిని గుర్తించినది తెలపాలన్నారు.

## ఈపురుపాలెం ప్రధాన రహదారికి మరమ్మతులు

**ప్రజాశక్తి-చీరాల**

ఈపురుపాలెం ప్రధాన రహదారి గుంతలు పడి వానదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని పూడ్చాలని ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ పంచాయితీ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతో కలిసి వైసిపి నాయకులు బిట్ర శ్రీనివాసరావు పనులను పర్యవేక్షించారు. గుంతలను తాత్కాలికంగా రద్దుతో నింపి వాహనదారులకు ఇబ్బంది లేకుండా, వర్షపు నీరు నిలబడకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు ఉన్నారు.

## నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం : డాక్టర్ హేమలత



ప్రజలతో మాట్లాడుతున్న డాక్టర్ సజ్జా హేమలత

- విజయంతంగా ఉచిత వైద్యశిభిరం
- ఉచితంగా మందులు పంపిణీ

**ప్రజాశక్తి-చీరాల**

చీరాల ప్రాంత వాసులు అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో డాక్టర్ సజ్జ చంద్రమౌళి మెమోరియల్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్‌ను ప్రారంభించినట్లు హాస్పిటల్ అధినేత, టిడిపి సీనియర్ నాయకురాలు, పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత అన్నారు. స్థానిక లైఫ్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ ప్రాంగణంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సజ్జ చంద్రమౌళి జన్మదినాన్ని పురస్కరించుకొని గుంటూరు లైఫ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. చీరాల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, డాక్టర్ సజ్జ హేమలత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన మెగా మెడికల్ క్యాంపులో న్యూరో, కార్డియాలజీ, జనరల్, చెవి, గొంతు, ముక్కు వైద్య నిపుణులు పాల్గొని పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. క్యాంపుకు హాజరైన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాకర్, డాక్టర్ బి దుర్గా హరిప్రసాద్, డాక్టర్ కొల్లా చంద్రలేఖ, డాక్టర్ మున్నంగి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సజ్జ చెన్నకేశవరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతోనే ఆనందం: మిత్ర బృందం



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

**ప్రజాశక్తి-చీరాల**

ఆపదలో ఉన్న వారి అవసరాలను గుర్తించి చేయూతనివ్వటం, సేవ చేయటంలోనే నిజమైన ఆనందం ఉంటుందని బాల మిత్రబృందం ప్రతినిధులు అన్నారు. పూజ్య గురూజీ శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి జన్మదినం సందర్భంగా కర్రి రాజేష్, అరేపాక మోహన్, బాలాజీ, ఉమా మహేశ్వరరావు, సారథి, బాలల మిత్రబృందం చీరాలలో పలు సేవా కార్యక్రమాలు చేశారు. మహిళా మండలి, అనాథ వృద్ధాశ్రమం, చీరాల ప్రసాద్‌నగరం డెబోరా గర్ల్స్ హోంలో పుస్తకాలు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. మాతృమూర్తిని మించిన దైవం లేదని, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు నాడు తమ తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారు.

## నారాయణస్వామి ఆదాయం రూ.2,37,670

**ప్రజాశక్తి- సిఎస్‌పురం**

మిట్టపాలెం నారాయణ స్వామి ఆదివారం ఆదాయం రూ. 2,37,670 వచ్చినట్లు ఆలయ ఇఒ నర్రా నారాయణరెడ్డి సోమవారం తెలిపారు. దర్శనం టికెట్లకు రూ.64,050, లడ్డూ ప్రసాదంకు రూ 29,160, శాశ్వత అన్నదాన పథకంకు రూ.89,344, ఆలయ మహా ప్రాకారం నిర్మాణానికి రూ.55,116 వచ్చినట్లు ఇఒ పేర్కొన్నారు.

## నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కారం: ఆర్డీవో

**ప్రజాశక్తి-రేపల్లె**

స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆర్డీవో జగన్నాథం పార్థసారథి సూచించారు. సోమవారం నిర్వహించిన స్పందనలో మొత్తం 13 అర్జీలను ఆయన స్వీకరించారు. ప్రతిరోజు స్పందనపై పది నిమిషాలు కేటాయిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్పందన గ్రీవెన్స్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించి సకాలంలో అర్జీలను పరిష్కరించాలని అన్నారు. అర్జీలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతి సోమవారం స్వీకరించే అర్జీలను వచ్చేవారం నాటికి పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఎలాంటి అర్జీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు స్పందన గ్రీవెన్స్ పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అందరికీ రక్ష : క్రిష్ణారెడ్డి



సర్టిఫికెట్లు అందజేస్తున్న పాలిరెడ్డి క్రిష్ణారెడ్డి

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

జగనన్న సురక్ష అందరికీ రక్షగా మారనుందని వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. మండంలోని కలనూతలలో జరిగిన జగనన్న సురక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఏదైనా సర్టిఫికెట్టు కావాలంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు గంటల్లో ఇస్తున్నామని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భూలక్ష్మి కీరానాయక్, ఎంపిటిసి దూదేకుల పకీరయ్య, సచివాలయ కన్వీనర్ రేల రమణారెడ్డి, ఎంపిడిఒ జి నాసర్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దారు శ్రీనివాసులు, విఆర్‌ఒ గుండారెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుగంధర్ పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న ఎంపిపి శ్రీకృష్ణయ్య

## బాధిత కుటుంబాలకు ఎంపిపి పరామర్శ

**ప్రజాశక్తి-నగరం**

మండల పరిధిలోని బోర మాదిగపల్లి పంచాయతీ శివారు ఎస్టీ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన నాలుగు కుటుంబాలను ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు వ్యక్తిగతంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు, ప్రభుత్వ సాయం రూ.5వేలు కలిపి రూ.15వేలను బాధితులకు ఎంపిపి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందోలు దేవదాస్, ఎంపీటీసీ సభ్యులు శ్రీమన్నారాయణాచార్యులు, నగరం సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, నగరం పిఎసిఎస్ చైర్మన్ మెత్తి రవికుమార్, ఉపసర్పంచ్ రత్నబాబు, వైసిపి నాయకులు కొండలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బియ్యం కౌంటర్‌ను ప్రారంభించిన తహసీల్దారు జివి సుబ్బారెడ్డి

## బియ్యం కౌంటర్ ప్రారంభం

**ప్రజాశక్తి-అద్దంకి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బహిరంగ మార్కెట్లో బియ్యం, కందిపప్పు ధరల నియంత్రణకు అద్దంకి రైస్ మిల్లర్ల అసోసియేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్‌ను తహశీల్దారు జివి సుబ్బారెడ్డి ప్రారంభించారు. రూ.34లకు సాధారణ రకం బియ్యం విక్రయించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా రైస్‌మిల్ అసోసియేషన్ తక్కువ ధరలకే బియ్యాన్ని అందించడం మంచి పరిణామమన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు పరమేశ్వరరెడ్డి, ఇతర వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లపై నిఘా


**ప్రజాశక్తి-పర్చూరు**

రౌడీ షీటర్లపై ఎల్లప్పుడు నిఘా ఉంటుందని పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్ హెచ్చరించారు. పర్చూరు పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. 17 మందిపై రౌడీ షీట్స్ ఉన్నాయని వివరించారు. నేరాలకు పాల్పడిన, శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ మంత్రి బాలినేనిని కలిసిన చేరెడ్డి

**ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్**

గిద్దలూరు వైఎస్‌ఆర్సిపి నాయకులు, వెంకటేశ్వర కన్స్ట్రక్షన్ అధినేత చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై లోతైన చర్చలు జరిపారు. చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో పాటు వైఎస్‌ఆర్సిపి నాయకులు యర్రం వెంకటరామిరెడ్డి, చేరెడ్డి జయరాంరెడ్డి, రామకష్ణ, మహానంది, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున

# సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున

**ప్రజాశక్తి-కొండపి**

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన కొండపి నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తదితరులతో కలిసి కొండపి శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా సమీక్షించారు. తాగునీరు, వైద్య ఆరోగ్య సేవలు, పాఠశాలల్లో నాడు-నేడు, విద్యుత్, పంచాయితీరాజ్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, దేవాదాయ శాఖ , తదితర 11 శాఖలకు సంభందించిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ, వాటి ఫలితాలను ప్రజలకు అందించడంలోనూ అధికార యంత్రాంగం చురుకైన పాత్ర పోషించాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు మేలు చేయడంలో ఏమైనా సాంకేతికంగా ఇబ్బందులు ఎదురైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావలని సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తన దృష్టికి తీసుకువస్తే, ముఖ్యమంత్రికి తెలియచేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామతీర్థం, వెలిగొండ ప్రాజెక్టు నుంచి కొండపి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని ఆర్.డబ్ల్యూఎస్ ఎస్.ఈ మర్ధన్ ఆలీని ఆదేశించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఓ విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్‌డిఓ అజయ్‌కుమార్, నియోజకవర్గ స్పెషల్ అదికారి నారదముని, వివిద శాఖల జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు.

# డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

## డివైఎఫ్‌ఐ జిల్లా కమిటీ డిమాండ్

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

డిఎస్‌సి, గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయాలని, అభ్యర్ధులు వయోపరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య'డివైఎఫ్ఐ) ప్రకాశం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్ధానిక స్పందన కార్యక్రమంలో సోమవారం ఈ విషయమై డిప్యూటీ కలెక్టర్‌కి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె వి.పిచ్చయ్య, కె ఎఫ్ బాబు మాట్లాడుతూ నిరుద్యోగులు ఎదురుచూస్తున్న పోస్టులన్నింటి భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు స్థానిక కిరణ్, వై.దానియేలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అర్జీ ఇస్తున్న డివైఎఫ్‌ఐ జిల్లా నాయకులు

# సంక్షేమాన్ని ఓర్వలేకే దుష్ప్రచారం

## మంత్రి సురేష్

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం తగదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో రథసారధి సిఎం జగన్‌మోహనరెడ్డి అని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని యడవల్లి గ్రామంలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రానున్న కాలంలో సిఎం జగన్‌మోహనరెడ్డి పథకాలు నిలిపివేస్తారని తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు గురువారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మయ్య, పాండురంగారెడ్డితో పాటు సర్పంచ్‌లు, మండలంలోని అధికారులు పాల్గొన్నారు.



నేషనల్ హైవే రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి సురేష్

### సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా..

**యర్రగొండపాలెం:** పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం ఆయన నేషనల్ హైవే అధికారులతో కలిసి యర్రగొండపాలెం పట్టణంలోని 565 జాతీయ రహదారిని పరిశీలించారు. రహదారికి ఇరువైపులా ఉన్న గృహాలను, వ్యాపార సంస్ధలను, పరిశీలించారు. అనంతరం యర్రగొండపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులు, స్ధానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ 565 జాతీయ రహదారికి ఇరువైపులా యర్రగొండపాలెం పట్టణంలోని ఆక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని చెప్పారు. కార్యక్రమంలో నేషనల్ హైవే పీడీ పార్వతీశం, ఎస్ఈ దేవానందం, ఈఈ రామాంజీ, ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు ఐవి సుబ్బారావు, నర్రెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు తక్షణం చెల్లించాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

క్లాప్ మిత్ర, కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఎ.పి.గ్రామపంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎ.ఇశ్రాయేలు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్,స్వచ్ఛ ఆంధ్ర పేరుతో గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాణాలను ఫణంగా పెట్టీ దుర్గంధంతో కూడిన చెత్త,మురికి, జంతు కళేబరాలను ఎత్తివేస్తున్న కార్మికులు ఆకలి కేకలు కనిపించటంలేదా అని ప్రశ్నించారు. .9 నుండి 16నెలలు జీతాలు చెల్లించకుండా కార్మికుల భార్యాబిడ్డలు పస్తులతో ఉంచటమే జగన్మోహన్ రెడ్డి దళితులు,పేదల సంక్షేమమా అని ప్రశ్నించారు. పంచాయితీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలుచేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు కార్మికులను నియమించిన ప్రభుత్వం జీతాలు ఇచ్చే బాధ్యత నుండి తప్పుకొవటం సిగ్గుచేటన్నారు. నిధుల లేమితో కునారిల్లుతున్న గ్రామపంచాయితీలపై కార్మికుల జీతాల భారం వేయడంతో నెలల తరబడి జీతాలు చెల్లించటంలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా తక్షణం 15వ ఆర్ధిక సంఘం నిధులు నుండి క్లాప్ మిత్ర, కాంట్రాక్ట్ కార్మికుల జీతాల బకాయిలు పూర్తిగా చెల్లించాలన్నారు. భవిష్యత్ లో ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. లేదా పంచాయితీలకు కార్మికుల జీతాలకు అయ్యే బడ్జెట్ అదనంగా ఇవ్వాలన్నారు. క్లాప్ మిత్ర, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్‌లను స్థబింపచేయాల్సి వస్తుందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి టి.రంగారావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్మికులకు 2019లో ప్రభుత్వం పెంచిన 10వేల రూపాయల వేతనాలు అమలు చేయాలన్నారు.

కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారికి ప్రతినిధి బందం సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఎ.పి.గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా నాయకులు యం.దానయ్య, యస్.గాలెయ్య, గోపాల్, కె.శ్రీను, అశోక్, నారాయణమ్మ, లక్ష్మీదేవి,జాన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు